పెన్ పవర్
తెలంగాణ రౌండప్
బుధవారం 23 ఏప్రిల్ 2025 పేజీలు 8

- మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ తూంకుంట గ్రామంలో భూ భారతి చట్టంపై సదస్సు..
- అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ గౌతమ్..
- రైతులకు, ప్రజలకు ఎలాంటి నష్టం, కష్టం వాటిల్లకుండా ప్రభుత్వం చర్యలు..
- భూభారతి చట్టంపై ఏలాంటి అపోహాలు లేకుండా నివృత్తి చేసుకోవాలన్న కలెక్టర్..
- క్రయవిక్రయాలు రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వేలతో భౌతిక సరిహద్దు,ల్యాండ్ మ్యాప్..
- భూ భారతి చట్టం అమలుతో రెవెన్యూ అధికారులపై మరింత బాధ్యత పెరిగింది..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 22:** రైతులకు, ప్రజలకు ఎలాంటి నష్టం, కష్టం వాటిల్లకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని..! భూ భారతి చట్టంపై ఏలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.. మంగళవారం శామీర్ పేట మండలంలోని తూంకుంట గ్రామంలోని మొగుళ్ల వెంకట్ రెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సుకు, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిపై రైతుల సందేహాలకు సమాధానమిస్తూ..! ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఎలాంటి నష్టం, కష్టం కాని తలెత్తకుండా చర్యలు చేపడుతుందని అన్నారు.. భూ భారతి చట్టంపై ఏలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని సూచించారు..

# భూ భారతిపై సందేహాలను...
# నివృత్తి చేసుకోండి

## అవగాహన సదస్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

-2లో

## సర్వే నెం.120లో.. రెవెన్యూ కూల్చివేతలు..
### విధులకు ఆటంకం కిలిగించిన కబ్జాదారునిపై కేసునమోదు..



- దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమి..
- చేతులు కాలాకు ఆకులు పట్టుకుంటున్న దుండిగల్ రెవెన్యూ అధికారులు..
- ఆరంభంలో వదిలేసి ఆతర్వాత చర్యలకు వెళ్తే..! ఎదురు తిరుగుతున్న కబ్జాదారులు..!
- మంగళవారం ఆర్ఐ అన్‌వేష్ ఆధ్వర్యంలో మూడు అక్రమ నిర్మాణాలు కూల్చివేత..
- ఓ కబ్జాదారునిపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఆర్ఐ ఫిర్యాదు..

-3 లో

## కాశ్మీర్ ఉగ్రదాడిలో హైదరాబాద్ వాసి మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూకాశ్మీర్ లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 27 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మందికి తీవ్ర బుల్లెట్ గాయాలయ్యాయి. మృతుల్లో హైదరాబాద్ కు ఐడీ అధికారి కూడా ఉన్నారు. మృతుడు ఐబీ అధికారి మనీష్ రంజన్‌గా గుర్తించారు. మనీష్ రంజన్ ని తన భార్య, ఇద్దరు పిల్లల ఎదురుగానే కాల్చి చంపినట్లు తెలుస్తోంది. మంగళవారం (ఏప్రిల్ 22) మధ్యాహ్నం 2గంటల సమయంలో బైసారన్ టూరిస్టు ప్రాంతంలో ఉన్న

-4 లో

# భూ భారతిపై సందేహాలను.. నివృత్తి చేసుకోండి..



రైతులవద్ద పత్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్..



సదస్సులో ప్రసంగిస్తున్న కలెక్టర్ గౌతమ్..

**కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 1989 ఆర్ఓఆర్ చట్టంలోని అంశాలు భూ భారతిలోని అంశాలు కొంత వరకు సిమిలర్గా ఉన్నాయని, అంతే కాకుండా రెవెన్యూ అధికారులకు ధరణీలో లేని అధికారాలు భూ భారతిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంధాలయ సంస్థ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది,రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..**

## ప్రైవేటు సర్వేయర్లు వద్దన్న రైతులు, కలెక్టర్ వివరణ..

సదస్సులో కొందరు రైతులు ప్రైవేటు సర్వేయర్లను ఉద్దేశించి, వారిని నియమించవద్దని కోరారు.. అందుకు వారికి కలెక్టర్ సమాధానం ఇస్తూ..! భూమి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల సమయంలో..! లైసెన్స్డ్ సర్వేయర్లతో భౌతిక సరిహద్దులు నిర్ధారించి, ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ ధృవీకరించిన తరువాతనే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యాప్లు వస్తాయని, దీని వల్ల ఎవరికి నష్టం జరగదని కలెక్టర్ వివరించారు.. దీంతో మీ భూ సరిహద్దులు పకడ్బందీగా ఉంటాయని, అది కూడా రైతు ఒప్పుకుంటేనే భూ సర్వే చేస్తామని కలెక్టర్ తెలిపారు.. ధరణితో పిఓబి సమస్యలు చాలా ఉన్నాయని, భూ భారతి చట్టంలో పిఓబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు.. ఈ భూ భారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్లైన్లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని తెలిపారు.. దీంతో వారివారి భూముల రికార్డుల వివరాలు సునాయాసంగా తెలుసుకోవచ్చని కలెక్టర్ వివరించారు.. గ్రామ పంచాయతీ అధికారులను నియమించి ప్రతి గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఏవైనా భూ వివాదాలు, తగాదాలు ఉంటే వాటిని తహసీల్దార్ల దృష్టికి తీసుకువెళతారని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అవగాహన సదస్సులో తెలిపారు..

## ధరణీ స్ధానంలోనే భూ బారతి చట్టం 2025: అడిషనల్ కలెక్టర్..

షామీర్పేట్ తూంకుంట గ్రామంలో నిర్వహించిన భూ భారతి అవగాహన చట్టం సదస్సులో పాల్గొన్న..! మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భూ భారతి చట్టం 2025 ద్వారా రెవెన్యూ అధికారులపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ, ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని తెలిపారు.. ధరణి స్ధానంలో కొత్తగా ఈ భూ భారతి వ్యవస్ధను అమలు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పష్టతను ఇచ్చారు.. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లతో పాటు 18 నిబంధనలు ఉన్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు.. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ వివరించారు..



కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



# పోప్ ఫ్రాన్సిస్ మరణం మానవాళికి తీరని లోటు

**హైదరాబాద్ పెన్ పవర్:** పోప్ ఫ్రాన్సిస్ మరణం రోమన్ కాథలిక్ చర్చికి విషాదకరమైన వార్త అని, మానవాళికి తీరని లోటని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ పేర్కొన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల దీపక్ జాన్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.పోప్ ఫ్రాన్సిస్ గొప్ప విశ్వాసం, వినయం మరియు కరుణ కలిగిన వ్యక్తి. కాథలిక్ చర్చికి మరియు ప్రపంచానికి పోప్ ఫ్రాన్సిస్ అందించిన అద్భుతమైన నాయకత్వానని అందించారని పేర్కొన్నారు.తన పాపసీ కాలంలో, సువార్త ప్రచారం, న్యాయం, దయ, ప్రేమ మరియు సయోధ్యను చూపించడానికి ఆయన పవిత్ర పోప్ ఫ్రాన్సిస్ నిరంతరం లోతైన నిబద్ధతను ప్రదర్శించారని కొనియాడారు.

ఆయన మాటలు మరియు చర్యలు లక్షలాది మంది హృదయాలను తాకాయని,, క్రైస్తవ విభజనల సరిహద్దులను అధిగమించాయి మరియు మరింత న్యాయమైన మరియు కరుణామయమైన ప్రపంచాన్ని సాధించడంలో అన్ని మతాల ప్రజలు చేతులు కలపడానికి ప్రేరేపించాయని పేర్కొన్నారు.



సోమవారం కూల్చివేతలకు వెళ్ళిన రెవెన్యూ సిబ్బందితో దురసుగా వ్యవహరించిన కబ్జాదారునిపై, దుండిగల్ ఆర్ఐ కేసునమోదుకి ఫిర్యాదు చేసి..! అర్ధగంట వ్యవధిలోనే, ఫిర్యాదులో తప్పుల సవరణ పేరుతో సంబంధిత ఫిర్యాదు వెనక్కి తీసుకున్న వ్యవహారంలో తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు, కంప్లైంట్ వెనక్కి తీసుకోవడంలో ఆంతర్యం ఏమిటని..? వాట్సప్ గ్రూపుల్లో చక్కర్లు కొడుతూ.. విషయం జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరడంతో కథ అడ్డతిరిగింది..దీంతో ఆర్ఐ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో వెలసిన మూడు అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు.. దీంతో వెనక్కి తీసుకున్న ఫిర్యాదును కూడా, దుండిగల్ ఆర్ఐ అన్వేష్ మళ్ళీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు దుండిగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 22:**



డి.పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాల కూల్చివేత..

# సర్వే నెం.120లో..
# రెవెన్యూ కూల్చివేతలు

## విధులకు ఆటంకం కిలిగించిన కబ్జాదారునిపై కేసునమోదు..



- దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120 ప్రభుత్వ భూమి..
- చేతులు కాలాకు ఆకులు పట్టుకుంటున్న దుండిగల్ రెవెన్యూ అధికారులు..
- ఆరంభంలో వదిలేసి ఆతర్వాత చర్యలకు వెళ్తే..! ఎదురు తిరుగుతున్న కబ్జాదారులు..!
- మంగళవారం ఆర్ఐ అన్వేష్ ఆధ్వర్యంలో మూడు అక్రమ నిర్మాణాలు కూల్చివేత..
- ఓ కబ్జాదారునిపై దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఆర్ఐ ఫిర్యాదు..

గండిమైసమ్మ-దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో మూడు అక్రమ నిర్మాణాలపై చర్యల సమస్య గాలివానగా తయారైంది.., సోమవారం అక్రమ నిర్మాణం కూల్చివేతలు తీవ్ర వివాదానికి దారితీసింది.. ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్న ఓ కబ్జాదారుడు, కూల్చివేతలకు వెళ్ళిన తమ విధులను అడ్డుకున్నాడని ఆర్ఐ, దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఏమైందో ఏమోకానీ అర్ధగంట వ్యవధిలోనే ఇచ్చిన ఫిర్యాదులో మార్పులు చేర్పులు చేయాలని వెనక్కి తీసుకోవడంతో వివాదం కాస్త మరిన్ని విమర్శలకు దారితీసింది.. ఆనోట ఈనోట సమాచారం జిల్లా ఉన్నాతాధికారులకు తెలిసింది కాబోలు..! పైనుండి ఒత్తిడి పెరిగి, మంగళవారం సంబంధిత మూడు అక్రమ కట్టడాలని దుండిగల్ రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.. అనంతరం వెనక్కి తీసుకున్న ఫిర్యాదును, ఆర్ఐ అన్వేష్ మళ్ళీ పోలీసులకు అందజేశారు.. కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో మళ్ళీ కబ్జాలకు పాల్పడితే ల్యాండ్ గ్రాబింగ్ కేసునమోదుకు ఫిర్యాదు చేస్తామని దుండిగల్ ఆర్ఐ అన్వేష్ హెచ్చరించారు..

## అంతకు ముందు(సోమవారం) ఏం జరిగింది..?

దుండిగల్ మండలం, డి. పోచంపల్లిలోని సర్వే నెంబర్ 120, సాయి పూజ కాలనీలో ఓ వ్యక్తి ప్రభుత్వం స్థలాన్ని ఆక్రమించి గత కొన్ని రోజులుగా పిల్లర్‌లతో అక్రమంగా నిర్మాణం చేపట్టి పనులు కొనసాగిస్తున్నట్లు ఇటీవల అధికారులకు ఫిర్యాదులు అందాయి.. దీంతో సైట్‌కి వెళ్లి పరిశీలించిన రెవెన్యూ అధికారులు సంబంధిత నిర్మాణం, ప్రభుత్వ భూమిలోనే ఉన్నట్టు నిర్ధారణకు వచ్చి, సోమవారం ఆర్ఐ అన్వేష్ ఆధ్వర్యంలో వీఆర్ఏ జితేందర్, కొంతమంది సిబ్బంది కూల్చివేతలకు వెళ్లారు. అక్కడ కబ్జాదారుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో పాటు వీఆర్ఏ జితేందర్‌తో నిర్మాణ దారులు గొడవకు దిగారు.. ఈ ఘటనపై దుండిగల్ రెవెన్యూ అధికారులు దుండిగల్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.. భూ కబ్జాదారులు తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు..



## అంతలోనే ఫిర్యాదు వెనక్కి..?

అయితే రెవెన్యూ అధికారులు తమపై పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలుసుకున్న భూ కబ్జాదారులు కొందరు కేసును లేకుండా బ్రతిమాలాడగా..! రెవిన్యూ అధికారులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని సమాచారం..? ఈ వ్యవహారంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.. కేసు నమోదు చేయకుండా వెనక్కి తీసుకోవడం వల్లనే ప్రభుత్వ భూమి కాస్త... ప్రైవేటు భూమిగా మారుతున్నాయని, అధికారుల ఉదాసీనతతో వ్యవహరిస్తే ప్రభుత్వ భూములు కనుమరుగు అవుతాయని స్థానికులు ఆరోపించారు..

# కాశ్మీర్ ఉగ్రదాడిలో హైదరాబాద్ వాసి మృతి

- మొదటి పేజీ తరువాయి

పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతిచెందిన టూరిస్టుల మృతదేహాలతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమయింది. కాల్పులు జరపొద్దని తమ వారిని విడిచిపెట్టాలని పలువురు టూరిస్టులు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాభర్తను చంపారు నన్ను కూడా చంపండి నేను చచ్చిపోతానని ఓ మహిళ విలపిస్తున్న దృశ్యాలు నెట్టింట వైరల్ గా మారాయి. విషయం తెలుసుకున్న హోంమంత్రి హుటాహుటిన జమ్మూకాశ్మీర్ కు వెళ్లారు. ఉగ్రదాడిలో గాయపడిన వారిని పరామర్శించారు. మరోవైపు కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాకు చెందిన మంజునాథ్ రావు అనే వ్యాపారవేత్త కూడా పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందాడు. మంజునాథ్ రావు మృతికి సీఎం సిద్దరామయ్య సంతాపం తెలిపారు.కర్ణాటక ప్రభుత్వం నుంచి అధికారుల బృందం కాశ్మీర్‌కు బయలుదేరిందని తెలిపారు. పహల్గా ఉగ్రదాడిని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తీవ్రంగా ఖండించారు. పౌరులే లక్ష్యంగా ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి అని ఒమర్ అబ్దుల్లా అన్నారు.ఇది ఉగ్రవాదుల పనే స్పష్టం చేశారు. మరోవైపు ప్రధాని మోదీ ఈ ఘటన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

# గౌహతి హైకోర్టుకు బాంబు బెదిరింపు.. భద్రత పెంపు




హైదరాబాద్ పెన్ పవర్:అస్సాం హైకోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. మంగళవారం (ఏప్రిల్ 22) మధ్యాహ్నం గౌహతి హైకోర్టు ప్రాంగణాన్ని పేల్చివేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ పంపించారు. బెదిరింపులు రావడంతో కోర్టు కార్యకలాలు కొద్ది సమయం పాటు నిలిచిపోయాయి. రిజిస్ట్రార్ వ్యక్తిగత జీమెయిల్ ఖాతాకు వచ్చిన ఈ ఆందోళనకరమైన ఇమెయిల్ ను వెంటనే భద్రతా సంస్థలకు సమాచారం అందించింది. బెదిరింపు సమాచారం అందిన కొద్దిసేపటికే పోలీసు బృందాలు, బాంబు స్క్వాడ్ , స్నిఫర్ డాగ్స్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కోర్టు ప్రాంగణం అంతటా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈమెయిల్ లోని విషయాలు, పంపిన వ్యక్తిని డిటెల్స్ తెలియాల్సి ఉంది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్తగా హైకోర్టు లోపల, బయట చుట్టు పక్కల భద్రత మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఏడాదిలో గౌహతిలో ఇది రెండో బాంబు బెదిరింపు ఘటన. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలో పలుచోట్లు పేలుడు పదార్థాలు ఉన్నాయని ఫేక్ బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు అంతరాయం కలిగింది. ఆ బెదిరింపు కూడా తరువాత ఫేక్ అని తేలింది. దేశవ్యాప్తంగా ఇలాంటి బెదిరింపు కాల్స్ పెరుగుతున్న క్రమంలో మంగళవారం గౌహతి హైకోర్టు బాంబు బెదిరింపులు భయాందోళనకు గురిచేశాయి. సోమవారం కూడా ఢిల్లీలోని కపషేరా, ద్వారక, నజాఫ్ గడ్ లోని అనేక సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ ఆఫీసులకు కూడా బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అయితే అవి ఫేక్ మెయిల్స్ అని తేలింది. అయితే గౌహతి హైకోర్టు ఫేక్ బెదిరింపులు ఈమెయిల్స్ ను అధికారులు సీరియస్ గా తీసుకున్నారు. నకిలీ బాంబు బెదిరింపులకు పాల్పడిన వారిని ఎంతటివారైన వదిలిపెట్టమని అధికారులు చెబుతున్నారు.ఈ బెదిరింపులపై దర్యాప్తు కొనసాగుతోంది.. గౌహతి ప్రజలు ప్రశాంతంగా ఉండాలని అధికారులు అన్నారు.

# హైదరాబాద్‌లో దంచి కొడుతున్న వర్షం.. దిల్‌సుఖ్ నగర్, చైతన్య పురిలో కుండపోత.. మరికొన్ని ప్రాంతాల్లో..



హైదరాబాద్ పెన్ పవర్:మధ్యాహ్నం వరకు నిప్పుల కుంపటి అన్నట్లుగా ఉంటున్న హైదరాబాద్ వాతావరణం.. సాయం త్రం అయ్యేసరికి పూర్తిగా మారిపోతోంది. ఉన్నట్లుండి మేఘాలు కమ్ముకుని చల్లబడుతోంది. దీనికితోడు బలమైన ఈదురుగాలులతో వానాకాలాన్ని తలపిస్తోంది. ఇవాళ ( మంగళవారం, ఏప్రిల్ 22) హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. దిల్‌సుఖ్ నగర్, చైతన్యపురి లో వాన బీభత్సం సృష్టిస్తోంది. క్యూములో నిం బస్ మేఘాల రాకతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. అదేవిధంగా మలక్ పేట్, సంతోష్ నగర్ ప్రాంతాల్లో కూడా వర్షం ప్రారంభమైంది. ఎల్బీనగర్ ఏరియాలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బల మైన గాలులు వీస్తున్నాయి. ఏ క్షణమైనా వర్షం రావచ్చునని అధికారులు హెచ్చరిస్తున్నా రు. ఉరుములు, మెరుపులు ఉండటంతో మేడ పైన ఉండి ఫోన్ లు మాట్లాడవద్దని హెచ్చరిం చారు. బయటకు వెళ్లేవారు కచ్చితంగా గొడుగు, రెయిన్ కోట్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

**గడ్డి అన్నారంలో కూలిన రావిచెట్టు:**

గడ్డి అన్నారం పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. ఈదురు గాలులతో ఏరియా మొత్తం దుమ్ముతో నిండిపోయింది. ఆ తర్వాత భారీ వర్షం కురవడంతో జనాలు ఇళ్లల్లోకి పరుగులు పెట్టారు. వాన ధాటికి కమలా నగర్ రోడ్ నెం.5 లో భారీ రావి చెట్టు కూలిపోయింది. చెట్టు కూలి గోడపై పడటంతో గోడూ కూలిపోయింది. అక్కడే ఉన్నా కారుపై పడి కారు డ్యామేజ్ అయ్యింది.

**అంబర్‌పేట్‌లో చిరుజల్లులు:**

అంబర్ పేట్ లో చిరుజల్లులు కురిశాయి. అప్పటి వరకు మండుతున్న కాలనీ ఒక్కసారిగా ఈదురుగాలులతో వచ్చిన మేఘాలతో చల్లబడింది. అంబర్ పేట్ పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. కాలనీ రోడ్డుపై సగ భాగం వర్షం కురవడం, మరో సగం కురవకపోవడం పిల్లలను ఆశ్చర్యానికి గురిచేసింది. రోడ్డుపైన నిలబడి సగం సగం కురుస్తున్న జల్లులను అల్లరిగా ఆస్వాదించారు.

# టీచర్ అయితే ఎవరికి గొప్పే.. : టీచర్ ను కాలేజీలోనే చెప్పుతో కొట్టిన స్టూడెంట్



హైదరాబాద్ పెన్ పవర్:పిల్లలను టీచర్లు కొట్టటం చూశాం.. ఇక్కడ రివర్స్.. టీచర్ ను చెప్పుతో కొట్టింది స్టూడెంట్.. అది నాలుగు గోడల మధ్య కాదు.. కాలేజీ క్యాంపస్ బయట.. చుట్టూ నలుగురు తిరుగుతున్న ప్లేస్ లోనే.. కాలి చెప్పు తీసి మరీ టీచర్ ను కొట్టింది ఆ స్టూడెంట్.. ఎంత మంచి స్టూడెంట్ కదా.. ఇంతకీ ఆ టీచర్ చేసిన తప్పేంటీ.. ఆ స్టూడెంట్ కు ఎందుకంత కోపం అనేది తెలుసుకుందామా..

విశాఖపట్నం జిల్లా భీమిలి పట్టణం. రఘు కాలేజీ ఉంది. కాలేజీలో మొబైల్ ఫోన్లు విపరీతంగా వాడటం.. రీల్స్ చేస్తూ చదువులు అటకెక్కుతున్నాయి. ఈ క్రమంలోనే ఓ ఉపాధ్యాయురాలు.. తీవ్రంగా మందలించింది స్టూడెంట్స్ ను. అయినా పిల్లల్లో మార్పు రాకపోవటంతో.. ఓ విద్యార్థిని సెల్ ఫోన్ ను తీసుకున్నది ఆ టీచర్. కాలేజీ అన్నాక కొన్ని కట్టుబాట్లు.. కొంత క్రమ శిక్షణ అవసరం కదా.. ఆ ఉద్దేశంతోనే ఆ విద్యార్థిని మొబైల్ ఫోన్ తీసుకున్నది ఆ టీచర్. ఈ విషయాన్ని ఆ విద్యార్థి చాలా చాలా సీరియస్ గా తీసుకున్నది. క్లాస్ అయిపోయిన తర్వాత కాలేజీ క్యాంపస్ లోనే ఉన్న టీచర్ దగ్గరకు ఆవేశంగా వచ్చిన ఆ విద్యార్థిని.. నా మొబైల్ ఫోన్ ఇవ్వు అంటూ దబాయించింది. ఈ విషయంపైనే ఆ టీచర్ ఏదో చెప్పబోతుంటే.. తన కాలి చెప్పు తీసి బెదిరించింది.. అంతటితో ఆగలేదు.. ఏ మాత్రం ఆలస్యం చేయలేదు ఆ విద్యార్థి.. తన చెప్పుతో.. ఆ టీచర్ చెంప పగలగొట్టింది.. నువ్వు ఎవరు నా ఫోన్ తీసుకోవటానికి.. మా వాళ్లను ఎందుకు తిడుతున్నావ్ అంటూ గట్టిగట్టిగా అరుస్తూ టీచర్ ను చెప్పుతో కొట్టింది.

ఈ విషయాన్ని గమనించిన చుట్టుపక్కల ఉన్న టీచర్స్ ఆ అమ్మాయిని పట్టుకుని పక్కకు తీసుకెళ్లారు. టీచర్ అంటే భయం లేదు.. భక్తి అంతకన్నా లేదు. టీచర్ ఏదో అన్నదని.. ఆ స్టూడెంట్ టీచర్ ను చెప్పుతో కొట్టటం అంటే మాటలా మరి.. ఎంత ధైర్యం కావాలి.. అప్పట్లో టీచర్ వస్తున్నారు అనగానే ఒక్కొక్కరు భయంతో వణికిపోయేవాళ్లు.. పిన్ డ్రాప్ సైలెంట్.. ఇప్పుడు టీచర్ కనిపిస్తే చాలు చెప్పుతో కొట్టే స్థాయికి వచ్చేశారు.. టీచర్ అయితే ఎవడికి గొప్ప అనే రేంజ్ లో ఉన్నారు నేటి స్టూడెంట్స్..

# హైదరాబాద్‌లో దారుణం... యజమాని దంపతులకు మత్తుమందు ఇచ్చి భారీ దోపిడీ

- హైదరాబాద్ కాచిగూడలో వ్యాపారి ఇంట్లో భారీ దోపిడీ
- యజమాని దంపతులకు ఆహారంలో మత్తుమందు కలిపిన నేపాలీ పనివాళ్లు
- సుమారు రూ. 50 లక్షల నగదు, కిలో బంగారం అపహరణ
- పోలీసుల అదుపులో ఒక నిందితురాలు... మరో నలుగురి కోసం తీవ్ర గాలింపు
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు




**హైదరాబాద్ పెన్ పవర్:**నమ్మిన పనివాళ్లే యజమానులకు తీరని ద్రోహం చేశారు. కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్కత్‌పురాలో నివాసముంటున్న ఓ వ్యాపారవేత్త దంపతులకు మత్తుమందు ఇచ్చిన పనివాళ్లు... ఇంట్లోని భారీ మొత్తంలో నగదు, బంగారంతో ఉడాయించారు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చి స్థానికంగా కలకలం రేపింది. బర్కత్‌పురాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త హేమరాజ్ ఇంట్లో ఏడాది క్రితం నేపాల్‌కు చెందిన ఓ మహిళ పనిమనిషిగా చేరింది. ఆమె పనితీరుతో నమ్మకం కుదిరిన హేమరాజ్, ఆ మహిళ పరిచయం చేసిన మరో నలుగురు నేపాలీలను కూడా పనిలో పెట్టుకున్నారు. ఇటీవల హేమరాజ్ కుమారుడు, కోడలు వేసవి సెలవుల నిమిత్తం విదేశాలకు (బ్యాంకాక్) వెళ్లారు. ఇంట్లో వృద్ధ దంపతులు మాత్రమే ఒంటరిగా ఉంటున్నారని గమనించిన నేపాలీ పనివాళ్ల బృందం, ఇదే అదనుగా భావించి దోపిడీకి పథకం పన్నారు. ఆదివారం సాయంత్రం, హేమరాజ్ దంపతులకు వారు తినే ఆహారంలో ద్రవరూపంలో ఉన్న మత్తుమందును కలిపినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అది తిన్న కొద్దిసేపటికే దంపతులిద్దరూ అపస్మారక స్థితిలోకి జారుకున్నారు. వెంటనే అప్రమత్తమైన నిందితులు, ఇంట్లో బీరువాలో దాచిన సుమారు రూ. 50 లక్షల నగదు, కిలో బరువున్న బంగారు ఆభరణాలను దోచుకున్నారు. అనంతరం, హేమరాజ్‌కు చెందిన కారులోనే అక్కడి నుంచి పరారయ్యారు.

సోమవారం ఉదయం రోజూ మాదిరిగా వాకింగ్‌కు వెళ్లే హేమరాజ్ ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో ఆయన స్నేహితులు, ఇరుగుపొరుగు వారికి అనుమానం వచ్చింది. ఇంట్లోకి వెళ్లి చూడగా, హేమరాజ్, ఆయన భార్య స్పృహ లేకుండా పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే వారిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వారిద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు పరారైన కారును సంతోష్ నగర్ ప్రాంతంలో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ దోపిడీతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న నేపాల్‌కు చెందిన ఒక మహిళను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పరారీలో ఉన్న మిగిలిన నలుగురు నిందితుల కోసం మూడు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, నగరం విడిచి వెళ్లకుండా అన్ని మార్గాల్లో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

గతంలో కూడా ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి పనికి కుదిరే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వారి పూర్తి వివరాలు, గుర్తింపు పత్రాలను పరిశీలించాకే పనిలో పెట్టుకోవాలని పోలీసులు పలుమార్లు హెచ్చరించిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## మెగా డీఎస్సీ పేరుతో జగన్ యువతకు మోసం చేశారు

**బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకుడు సూర్యనారాయణ రెడ్డి**

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ హయాంలో మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను మాజీ సీఎం జగన్ మోసం చేశారని బద్వేలు నియోజకవర్గ. కూటమి నాయకుడు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు డీఎస్సీ నోటిఫికేషన్ పై తొలి సంతకం చేసి నిరుద్యోగులకు న్యాయం చేశారన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 6 వేలు డీఎస్సీ ఇస్తానని నమ్మించి మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన మాట ప్రకారం 16 వేల డీఎస్సీ పోస్టులను విడుదల చేశామన్నారు. . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. పాస్టర్లకు ఐదు వేలు, ఆర్పిలకు 10 వేలు జీతం పెంచడం జరిగిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని సరిదిద్దుతూ సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో డీఎస్సీ పోస్టు అత్యధిక రావడం సంతోషకరమన్నారు.

# కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** :వయో వృద్ధులైన కన్నవారిని విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బి.సత్యప్రసాద్ హెచ్చరించారు.మంగళవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన గోడ పోస్టర్లను,కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు సీనియర్ సిటీజేన్స్ యాక్టు-2007 రూల్స్ 2011 లోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ గోడ పోస్టర్లను,కరపత్రాలను రూపొందించిన జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినందించారు.జిల్లాలోని జిల్లా,డివిజన్,మండలాల్లోఅన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీల్లో చట్టానికి సంబంధించిన పోస్టర్లు అంటించడం,కరపత్రాలు పంచడం ,ఫ్లెక్సీలతో అందరికీ అవగాహన కలుగుతుందన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు సూచనలతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టాస్కా ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,దేవేందర్ రావు,ఎం.డి.ఇక్బాల్,నారాయణ,కొండాపూర్ యాకూబ్ హుస్సేన్,జాఫర్,బాలయ్య,మధుసూదన్,జలజ,విజయ లక్ష్మి,జిల్లా,డివిజన్,వివిధ మండలాల సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహం ప్రతిష్ట మహోత్సవం

**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేలు పట్టణం మైదుకూరు రోడ్డు లోని శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో సోమవారం నుండి గురువారం వరకు వైభవంగా శ్రీ తెస్తాలే కార్య సిద్ధి వినాయక స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాన్ని శ్రీరామ కవచం శివరామకృష్ణ శర్మ రాయి పెద్ది సుబ్బరామ శర్మ బోయలకుంట్ల సుబ్బ నరసయ్య స్వామి, ప్రభాకరయ్య స్వామి, అన్నదానం సుబ్రహ్మణ్యం శర్మ, కృష్ణ పార్టీ లక్ష్మీనారాయణ శాస్త్రి ఎస్ చరణ్ శర్మ ఆధ్వర్యంలో విగ్ర ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం జరిగిందిలి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు యాదాల కృష్ణమూర్తి, పెద్ది శెట్టి పిండి లక్ష్మయ్య, కొలిశెట్టి రమేష్, ప్రిన్సిపాల్ చిన్ని బసవయ్య, పరిటాల వెంకటసుబ్బయ్య, సముద్రాల రఘురామయ్య,వి, వి , రమణ తో పాటు పలువురు ప్రముఖులు, వ్యాపారస్తులు విగ్ర ప్రతిష్ట మహోత్సవంలో స్వామివారిని దర్శించుకున్నారు, వారికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ,తో పాటు పలువురు కమిటీ సభ్యులు పలువురికి ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

## ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. కోరుట్ల పట్టణంలోని 24వ వార్డు గోవిందగిరి నగర్, పద్మపురివాడ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఆదించే పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని, సంభాషణ, ఆట, కథ ద్వారా పిల్లలకు మానసిక మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సుజాత, లక్ష్మీ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

## రానున్న 3 రోజులు భానుడి భగభగలు .. బయటకు వెళ్లొద్దని హెచ్చరికలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్ర, తెలంగాణలో నేటి నుంచి 3రోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశలున్నట్లు పేర్కొన్నారు. మిగతా జిల్లాల్లో 42-44 డిగ్రీలు, హైదరాబాద్ నగరంలో 41-42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకావొచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్నం పూట అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని, తరచూ నీళ్లు తాగుతూ ఉండాలని సూచించారు.

# కొండగట్టు జేఎన్టీయూహెచ్ లో నాలుగవ రోజుకు చేరిన సమ్మె

**హైదరాబాద్ పెన్ పవర్:**
జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్) కొండగట్టు క్యాంపస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ సేవలను క్రమబద్ధీకరించాలనే ప్రధాన డిమాండ్‌తో చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. దీక్షాశిపురంలో కూడి, నినాదాలు చేస్తూ ప్రభుత్వం తమ గోసని పట్టించుకోవాలంటూ వారు డిమాండ్ చేశారు. ఇటీవల ఓయూలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అక్రమంగా అరెస్ట్ చేసిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు.ఇది ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే చర్య. మేము న్యాయం కోరుతూ శాంతియుతంగా పోరాటం చేస్తే ప్రభుత్వం ఈ రీతిలో అణిచివేయడమా. అంటూ వారు ప్రశ్నించారు.ఓయూ వీసీ నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రశాంతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులను అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని వారు అభిప్రాయపడ్డారు. ఇలాగే ప్రభుత్వం గానీ,




ఉన్నత అధికారులు గానీ మా నిరసనను అణచివేయాలనే ప్రయత్నిస్తే, మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా పట్ల సానుకూలంగా ఉందన్న మేము నమ్ముతున్నా, కొన్ని విశ్వవిద్యాలయాల ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే నివేదికలు ఇస్తూ మా ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఆటంకం కలిగిస్తున్నారని ” వారు ఆరోపించారు. ‘మేము ఎలాంటి అదనపు కోరికలు కోరడం లేదని. మా సేవలను గుర్తించి, న్యాయంగా క్రమబద్ధీకరించాలని మాత్రమే ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు స్పష్టంచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, రాకేష్, వెంకటేష్, రాజేష్, దిలీప్, రాజేందర్, సమ్రన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం.....

**హైదరాబాద్ పెన్ పవర్:**
నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.

భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.

ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురెష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, సిగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్ రోడ్డు బాపన్న మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిటిసి చిందం మహేష్ పటేల్ తోట చంద్రయ్య, ఆ రెల్లి కొమురయ్య గౌడ్ ,బర్ల శ్రీనివాస్, బుద్ధార్తి బుచ్చయ్య రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట టాస్కా జోరు - గ్రామాల్లో ప్రచారహోరు.. యితం నో..7

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 22 పెన్ పవర్:** : వయో వృద్ధుల సంరక్షణపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన పథకాల అమలు, అవగాహనపై యాదగిరిగుట్ట మండల టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) చేపట్టిన ప్రచార జోరుతో గ్రామాల్లో మంచి స్పందన కనిపిస్తోంది. యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్, ఎమ్మార్వో, ఎంపీడీఓ కార్యాలయాల్లో మండల టాస్కా అధ్యక్షకార్యదర్శులు ముడుంబై జయమోహనా చార్య, పులగం చక్రపాణి నేతృత్వంలో చేపట్టిన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులనుంచి మంచి స్పందన కనిపించింది.

వృద్ధులకు చట్ట సంరక్షణ: ఏసిపి రమేష్ కుమార్ వయో వృద్ధుల సంరక్షణపై పిల్లలు నిర్లక్ష్యం చేయడం తగదని, అన్యాయం జరిగితే పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఏసిపి పి రమేష్ కుమార్ సీనియర్ సిటిజన్స్ కు సూచించారు. వృద్ధుల సంరక్షణపై జిల్లా పోలీసు అధికారులు ఇప్పటికే సూచనలు జారీ చేశారని అన్నారు. టాస్కా ప్రచార పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.

బాధ్యతలపై అవగాహన: ఎంపీడీఓ నవీన్ కుమార్ మండల టాస్కా చేపట్టిన ప్రచారంతో వృద్ధుల సంరక్షణపై మంచి అవగాహన ఏర్పడుతుందని మండల ఎంపీడీఓ నవీన్ కుమార్ అన్నారు. టాస్కా ప్రచార కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. టాస్కా కమిటీ కృషిని ఆయన అభినందించారు.

**పోషణ బాధ్యత పిల్లలదే : మాజీ ఎంపీపి చీర శ్రీశైలం**

కుటుంబం కోసం అహర్నిశలు కృషి చేసి వృద్ధాప్యం లో ఉన్న తల్లిదండ్రులను పోషించే బాధ్యత సంపూర్ణంగా పిల్లలదేనని మాజీ ఎంపీపి చీర శ్రీశైలం అన్నారు. ప్రచార పోస్టర్ ఆవిష్కరణ లో ఆయన పాల్గొంటూ వృద్ధుల సంరక్షణ, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టు బడి వుందన్నారు. వృద్ధులకు సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.

ప్రచారంతో నే అవగాహన: డిటి సత్యం ప్రచార కార్యక్రమంతో సమాజంలో అవగాహన పెరుగు తుందని యాదగిరిగుట్ట మండల డిప్యూటీ తహసీల్దార్ సత్యం అన్నారు. కార్యాలయం ఆవరణలో టాస్కా పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.

**జోరుగా సభ్యత్వాలు: జయమోహనా చార్య, చక్రపాణి**

మండలంలోని ప్రతి గ్రామంలో వయో వృద్ధులను సభ్యులుగా చేర్పించేందుకు యాదగిరిగుట్ట టాస్కా చేపట్టిన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంచి స్పందన కనిపిస్తోందని మండల టాస్కా అధ్యక్ష కార్యదర్శులు ముడుంబై జయమోహనా చార్య, పులగం చక్రపాణి ఆనందం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో టాస్కా సంక్షేమ భవన నిర్మాణం కోసం అందరూ సంపూర్ణ సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాల్లో టాస్కా నాయకులు, సభ్యులు డాక్టర్ రాగి సహదేవ్,ఎం నరసింహారెడ్డి, పులుగం బాలరాజు, నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, పన్నగేశ్వర్ రావు, కె మల్లారెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు

# సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటిన తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు

**హైదరాబాద్ ఏప్రిల్ 22 పెన్ పవర్:** బీసివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి.యితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు.కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు.తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సును తనిఖీ చేసిన సిద్దిపేట ట్రాఫిక్

**సిద్దిపేట: పెన్ పవర్:** సిద్దిపేట పట్టణం వాహన తనిఖీలలో భాగంగా శ్రీ చైతన్య ప్రైవేటు స్కూల్ బస్సును తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ. తప్పకుండా డ్రైవర్ యూనిఫామ్ ధరించాలని బండి ఫిట్నెస్ ఉందా లేదా ప్రతిరోజు తనిఖీ చేసుకోవాలని సూచించారు పిల్లలను ఎక్కించుకొని పోయేటప్పుడు మరియు ఇండ్ల వద్ద దించేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ మరియు వాహనానికి సంబంధించిన ప్రతి ఒక్క పేపర్ ఎప్పుడూ వాహనంలోనే ఉంచుకోవాలని తెలిపారు. స్కూల్ పిల్లలు కాబట్టి వాహనాన్ని నెమ్మదిగా జాగ్రత్తగా నడిపించి పిల్లలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని తెలిపారు. డ్రైవర్ కు క్రమశిక్షణ నిబద్ధత చాలా ముఖ్యమన్నారు. రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. వేసవికాలం అయినందున ఫైర్ ప్రాబ్లం రాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డ్రైవర్లకు సూచించారు.




## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**కోరుట్ల,ఏప్రిల్ 22:పెన్ పవర్:**పాడి రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్య సహసంచాలకులు డాక్టర్ బి. నరేష్ సూచించారు. మంగళవారం కోరుట్ల మండలం గుమ్మలాపూర్ గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో 34 మంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ బి నరేష్ సహసంచాలకులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒకటే మార్గం అన్నారు. ఈ వ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడిపశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చునని, కావున రైతులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్ సంతోష్ కుమార్, మండల పశు వైద్య సిబ్బంది,పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు

## యోగా గురువు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం

**న్యూ ఢిల్లీ ఏప్రిల్ 22: పెన్ పవర్:**యోగా గురువు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలో షర్బత్ జిహాద్ నడుస్తోందన్న రాందేవ్ వ్యాఖ్యలపై ఢిల్లీ కోర్టు మండిపడింది. బాబా రాందేవ్ చేసిన వ్యాఖ్యలపై హమ్‌దర్ద్ సంస్థ పిటిషన్ వేయడంతో కోర్టులో విచారణ జరిగింది. రాందేవ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూచించింది. ఏ మతాన్ని కించపర్చలేదన్న రాందేవ్ బాబా లాయర్ న్యాయస్థానానికి తెలిపాడు. ఇలాంటి వ్యాఖ్యలకు ముందు అంతరాత్మను ప్రశ్నించుకోవాలని చురకలంటించింది. బాబా రాందేవ్ షర్బత్ జిహాద్ వ్యాఖ్యలకు కోర్టు చీవాట్లు పెట్టింది. ఇలాంటి వ్యాఖ్యలు సభ్యసమాజానికి సిగ్గుచేటు అని మందలించింది.

## వడదెబ్బ కారణంగా ఏ ఒక్కప్రాణం పోకూడదు

**హైదరాబాద్ పెన్ పవర్:**తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వడగాల్పులు, రాబోయే వర్షాకాలానికి సంసిద్ధతపై చర్చ జరిగింది.మంత్రి మాట్లాడుతూ వాతావరణ మార్పులకు తగ్గట్లు అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలి. ప్రణాళికతో సమయం నిర్దేశించుకుని ముందుకెళ్లాలి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాల్పులు ఎక్కువగా ఉండే అవకాశం. గతేడాది నంద్యాలలోని గోస్పాడులో అత్యధికంగా 47.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. రోజురోజుకు ఉష్ణోగ్ర తలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి. 2025 ఏప్రిల్లో పల్నాడు జిల్లా నరసరావుపేటలో 43.7 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత నమోదు అయింది. 2014,15,16 సంవత్సరాల్లో అత్యధికంగా 49.1, 50.3,48.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఎండలు, వడగాల్పులపై అవగాహన పెంచాలి అన్నారు.

## దేశ్ ముఖ్ గ్రామంలో మాదక ద్రవ్యాలపై అవగాహన

**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్ ముఖి గ్రామంలో వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు గంజాయి మరియు బెట్టింగ్ లకు పాల్పడవద్దని ఎస్సై భాస్కర్ రెడ్డి , పోలీసు సిబ్బంది అవగాహన కల్పించారు.
స్థానిక యువత గంజాయి మత్తులో నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దు. ఐపీఎల్ సమయం లో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ పెట్టి మోసపోవద్దు, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పడితే తమకు సమాచారం అందించాలని తెలిపిన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ ముఖ్ గ్రామంలో పలు కాలేజీల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## ముంగండ జడ్పీ స్కూలు లో తల్లిదండ్రుల నిరాహార దీక్ష




**హైదరాబాద్ పెన్ పవర్:** హెచ్ఎం ను వెంటనే బదిలీ చేయాలంటూ ముంగండ జడ్పీ హైస్కూల్లో ఆమరణ విద్యార్థులు తల్లిదండ్రులు నిరాహార దీక్షకు దిగారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం ముంగండ జడ్పీ హైస్కూల్లో ఆమరణ నిరాహారదీక్షకు దిగారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలని వెంటనే బదిలీ చేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. హెచ్ఎం వేధింపులు మితిమీరాయని ఆరోపించారు. గతంలో హెచ్ఎం వేధింపులకు ఒక టీచర్ ఆత్మహత్య చేసుకున్న వైనం. తక్షణమే హెచ్ ఎం ను బదిలీ చేయాలంటూ హైస్కూల్ ప్రాంగణంలోనే ఆమరణ నిరాహార దీక్షలు దిగారు.

## ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదల

### సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత, ఫస్టియర్‌లో 66.89 శాతం ఉత్తీర్ణత

### గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగిన ఉత్తీర్ణత.. బాలికలదే పై చేయి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విడదల చేశారు. ఇంటర్ సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత, ఫస్టియర్‌లో 66.89 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలు చూడలంటే కింద లింక్‌ను ఓపెన్ చేస్తే కనిపిస్తాయి.

# జిల్లాలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని పట్టిషంగా అమలు చేయాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** పిల్లలు, యుక్త వయసు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లుల పోషకాహార స్థితిని ఎప్పటి కప్పుడు సరి చూసుకొని పోషకాహార లోపం లేకుండా కృషి చేయాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టర్ లోని సమావేశ మందిరం నందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు (7 వ పౌష్టికాహార పక్షోత్సవం) పోషణ్ పక్వాడ పై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం కు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, ఎత్తు వయసు పిల్లలలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఏప్రిల్ ఎనిమిదవ తేదీ నుంచి 22వ వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి జిల్లా వ్యాప్తంగా చక్కగా పోషణకు సంబంధించిన 14 రోజులు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. గర్భవతులు, పాలిచ్చే తల్లులు, యుక్త వయసు పిల్లలతో అనుసంధానం అవ్వాలని లేకపోతే తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, కౌమారదశ బాలికలలో రక్తహీనత తో బాధపడడం, శారీరక, మానసిక పెరుగుదల నిలిచిపోవడం వంటి సమస్యలకు గురికావాల్సి ఉంటుందని అన్నారు. నోడల్ డిపార్ట్మెంట్ అయినా మహిళా శిశు సంక్షేమ శాఖ వారు అంగన్వాడి స్థాయిలో అందరినీ సమన్వయం చేసుకొని పోషకాహారం పై అవగాహన కల్పించాలన్నారు. 1000 రోజులు అయిన గర్భం దాల్చిన నుంచి బిడ్డ పుట్టిన 2 సంవత్సరాల లోపు వరకు గల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. గర్భం దాల్చినప్పటి నుంచి స్కానింగ్, హిమోగ్లోబిన్ చెకప్, టీకాలు వేయించుకోవడం, ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడడం చర్యల వలన ఆరోగ్య ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాకార కిట్స్ వారు సద్వినియోగం చేసుకుంటున్నారో లేదో ఎప్పటికప్పుడు సరిచూసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి కార్యకర్తలు అని తెలిపారు. ఆశ, ఏఎన్ఎం వర్కర్లు వారి పరిధిలోని గర్భం దాల్చిన మహిళలకు పౌష్టికాహారం గురించి తెలియజేయాలని వారి పాత్ర ముఖ్యమైందని తెలిపారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తూ హైరిస్క్ కేసులనుగుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టాలనీ సంబంధిత శాఖల వారు చూడాలన్నారు. వయసు మరియు ఎత్తుకు తగిన బరువు కంటే ఎక్కువ బరువు ఉండటం వలన పిల్లలు ఊబకాయంకు గురి అవుతారని ఆహారపు అలవాట్ల మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భవతి రెండు నెలల డెలివరీ కి ముందే ఏ హాస్పిటల్లో డెలివరీ చేసుకోవాలో మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. మ్యాపింగ్ చేసుకోవడం వలన సంబంధిత హాస్పిటల్లో సాధారణ సుఖ ప్రసవం అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు.
జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని మాట్లాడుతూ.. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, యుక్త వయసు పిల్లలు, చిన్న పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చేయడమే లక్ష్యంగా అనేక పోషకాహార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భవతిగా ఉన్నప్పటి నుంచి తిరిగి తల్లి అయ్యేంతవరకు అన్ని రకాల సౌకర్యాలు, వారిలో పోషణ స్థితిని పెంపొందించే దిశగా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. చిన్నపిల్లలకు 6 నెలల వరకు తల్లిపాలు తాగించడం వంటి అలవాటు చేయించాలని గ్రామస్థాయి వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల ఏప్రిల్ 8 నుంచి 22 వరకు గ్రామస్థాయిలో స్థానికంగా ఉండే మహిళా సంఘాలు, హెల్త్ సమన్వయంతో ఆరోగ్య స్థితిని తెలుసుకొనేలా అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జరిగింది తెలిపారు.
ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ గర్భవతులకు శ్రీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం తర్వాత శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్ ను పరిశీలించి డిపార్ట్మెంట్ వారిని అభినందించారు. చేశారు.
ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, డి ఏ ఓ శాంతకుమారి, ఆర్డబ్ల్యూఎస్ అధికార విజయకుమార్ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బండేనక బండి కట్టి బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన సూర్యాపేట రైతాంగం..

**హైదరాబాద్ పెన్ పవర్:**సూర్యపేట నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్వయంగా ఎడ్లబండి నడిపి యాత్రను ప్రారంభించారు. నెమ్మికల్ దండు మైసమ్మ తల్లికి మొక్కి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎడ్లబండ్ల యాత్రకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సుమారు 5 కి.మీ పైగా ఎడ్లబండి నడిపి యాత్రను ఉత్సాహంగా జగదీష్ రెడ్డి ముందుకు నడిపించారు. జగదీష్ రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా బిఆర్ఎస్ రజతోత్సవ సభ. 24 ఏండ్లు పూర్తి చేసుకుని 25 లో అడుగుపెడుతున్న బిఆర్ఎస్ పార్టీ. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సారధ్యంలో జరుగనున్న 25 ఏండ్ల బీఆర్ఎస్ పండుగ.. భారీ బహిరంగ సభ. సూర్యాపేట నుంచి రైతులు ఎడ్ల బండ్లతో తరలి వెళ్లడం ఆనందంగా వుంది. బండెనక బండి కట్టి.. 16 బండ్లు కట్టి అన్న పాటను సూర్యాపేట రైతులు మళ్ళీ గుర్తు చేస్తున్నరు. రైతాంగంతోపాటు అన్ని రంగాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి తప్పు చేశామని తెలుసుకున్నరు. నీడలో ఉన్న వాళ్ళం ఎండనబడ్డామని బాధతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై కోపంగా ఉన్నారు. దండగ అనుకున్న వ్యవసాయాన్ని పండగలాగా మార్చిన ఘనత కేసీఆర్ ది. అటువంటి దేవుడు లాంటి కేసీఆర్ ని వదులుకున్నామన్న బాధలో ప్రజలంతా ఉన్నారు. అందుకే కెసిఆర్ మీద అభిమానంతో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రైతాంగం ఎడ్లబండ్లపై బయలుదేరింద్రు. ప్రజలంతా హాజరై ఈసభను కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేక సభలాగా నిర్వహించుకోవాలని భావిస్తున్నారు. గత పది రోజులు క్రితం రైతులు కలిసి ఎడ్లబండ్లపై వెళ్తామంటే.. 130 కిలోమీటర్ల మేర ఈ ఎండలో వెళ్లడం సాధ్యమైద్దా అన్నాను . కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను తట్టుకున్నోళ్లం.. ఈ ఎండలను తట్టుకోవడం లెక్క కాదని రైతులు దీమాగా చెప్పింద్రు. సభ సమయానికి చేరుకునేలా ముందుగా అనుకున్న ప్రకారం 5 రోజుల ముందుగా బయలుదేరారని అన్నారు.